క్లుప్తంగా

సాలికిరిలో సామూహిత వ్రతాలు



సామూహిక వ్రతాలలో పాల్గొన్న భక్తులు

భామిని: మండలంలోని సాలికిరిలో వెలసిన శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత సత్యనారాయణ ఆలయంలో గురువారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉపాలయాలుగా శ్రీలక్ష్మి, గణేశుడు, గరుక్మంతుడు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో భాగంగా సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఆలయ పురోహితులు ఆధ్వర్యంలో పూజలు చేశారు.

ఎన్నికలకు ప్రజలు సహకరించాలి



చినకుదమలో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ మంగరాజు

జియ్యమ్మవలస: మండలంలోని కుదమ గ్రామంలో చినమేరంగి సీఐ బి.మంగరాజు సిబ్బందితో కలసి గురువారం ఓటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు ఓటర్లంతా సహకరించాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి తగాదాలు, వివాదాలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ చిన్నంనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

సీతానగరం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఎస్సై ఎం.రాజేష్ కోరారు. మండలంలోని జోగింపేట గ్రామస్తులతో బుధవారం రాత్రి సమావేశమయ్యారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అల్లర్లకు పాల్పడేవారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

90 మందికి వైద్యసేవలు



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ శ్రీకాంత్

పార్వతీపురంటౌన్: మండలంలోని వెంకంపేట గ్రామంలో 'ఫ్యామిలీ ఫిజీషియన్' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యులు శ్రీకాంత్, వైద్య సిబ్బంది గ్రామంలోని సుమారు 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి, గర్భిణులు, బాలింతలకు అవసరమైన వైద్య సేవలందించారు. తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ప్రతీ గ్రామంలో నెలకు రెండు సార్లు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గడ్డివాములు దగ్ధం



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

సీతానగరం: మండలంలోని గుచ్చిమి కళ్లాల్లో గురువారం సంభవించిన అగ్ని ప్రమాదంలో పశువుల మేతకని ఉంచిన గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన రైతులు టి.నారాయణరావు, జి.వెంకటరమణ, ఎస్.తిరుపతిరావు, అప్పలనాయుడు పశువుల మేతకోసం కళ్లాల్లో నిలువచేసిన గడ్డికుప్పలు దగ్ధమయ్యాయి. గ్రామస్తుల సమచారం మేరకు పార్వతీపురం అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం

పాలకొండ రూరల్: దోమల కారణంగా మలేరియాతో పాటు వివిధ రకాల వైరల్ జ్వరాలు విజృంభిస్తాయని మలేరియా టెక్నికల్ కోఆర్డినేటర్ ఎస్.భువన్‌కుమార్ అన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని అన్నవరం గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. దోమల జీవించే ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని, మురుగు, నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. తద్వారా దోమల నియంత్రించవచ్చన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టండి



వత్తాడలో ఎన్నికల ప్రచారంలో అభివాదం చేస్తున్న కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

- ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి
- కొండవాడ, లుంబేసు, పి.ఆమిటి, మండ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం
- సాదరంగా స్వాగతం పలికిన గిరిజనులు

గుమ్మలక్ష్మీపురం: పార్టీలకతీతంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి కోరారు. మండలంలోని కొండవాడ పంచాయతీ పులిగూడ, వత్తాడ, ఒప్పంగి, ఆలవడ్డ, కురాసింగి గ్రామాల్లో, లుంబేసు పంచాయతీ గౌడుగూడ, లప్పటి గ్రామాల్లో, పి.ఆమిటి పంచాయతీ కారివలస, మొరమగూడ, పి.ఆమిటి, పి.ఆమిటి కాలని, వంజరాపుగూడ గ్రామాల్లో, మండ పంచాయతీలోని ఎగువమండ, దిగువ మండ, టిక్కబాయి గ్రామాల్లో ఆమె ఎంపీపీ కుంబురుక దీనమయ్య, జెడ్పీటీసీ మండంగి రాధిక, వైస్ ఎంపీపీలు నిమ్మక శేఖర్, లక్ష్మణరావు తదితర పార్టీ శ్రేణులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం నిమిత్తం ఆయా గ్రామాల్లోకి వెళ్లిన ఎమ్మెల్యే అభ్యర్థికి గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె గిరిజనులతో మాట్లాడుతూ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గిరిజనులు అడగకుండానే అటవీ భూములకు శాశ్వతమైన హక్కులు కల్పిస్తూ పట్టాలను మంజూరు చేశారని, ఆ భూముల్లో పంటలు సాగు చేసుకునేందుకు వీలుగా రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని కూడా అందించారని గుర్తు చేశారు. అంతే కాకుండా మండల స్థాయికే పరిమితమైన ప్రభుత్వ సేవలను గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా గ్రామ స్థాయికి తీసుకొచ్చి, అర్హులకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ వలంటీర్ల ద్వారా ఇంటి ముందుకే తీసుకొచ్చి అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికలప్పుడే ప్రజలముందుకు వచ్చి అమలు సాధ్యం కాని హామీలిచ్చే టీడీపీ నాయకులు ఈ ఎన్నికల్లో మరలా సూపర్ సిక్స్ పథకాల పేరుతో గ్రామాల్లోకి వస్తున్నారని వారి మాటలను నమ్మవద్దన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా జి.తనూజారాణిని గెలిపించేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట స్థానిక సర్పంచులు ఎం.కృష్ణారావు, తోయక చిలకమ్మ, తాడంగి దమయంతి, ఎంపీటీసీ తాడంగి బృందావణి, మండంగి గౌరమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు తోయక గోపాల్, నిమ్మక గోపాల్, తోయక మాధవరావు, ఆనంద్, గుంపస్వామి, బోగపురపు నాగు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.గౌరీశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

కళావతికి జనం జేజేలు



ప్రచారంలో ఓటు అర్థిస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

- చీకటిలో కండువాలను మార్చే నాయకులను నమ్మొద్దు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

పాలకొండ రూరల్: నియోజకవర్గంలో అధికారమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు చీకట్లో కండువాలు మారుస్తున్నారని, వారి నైజం అదేనని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండంలోని పణుకువలసలో గురువారం గడప గడపకు వెళ్లిన ఆమె ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన కళావతి జనం జేజేలు పలికారు. అడుగడుగునా అపూర్వ ఆదరణ కనబరిచారు. ఎదురొచ్చి మంగళహారుతులు పట్టారు. విజయ తిలకం దిద్దారు. జగనన్న అందించిన సంక్షేమ ఫలాలు పొందుతున్న తాము కృతజ్ఞతగా ఉంటామని జగనన్ననే గెలిపిస్తామని ప్రజలు తమ మద్దతు తెలిపారు. అనంతరం దుగ్గి, నక్కపేట, చింతాడ, పద్మాపురం వాటపాగు, అట్టలి గ్రామాల్లో తన ప్రచారాన్ని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌తో కలసి నిర్వహించారు. ప్రతీ గ్రామంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కళ్ల ముందే తమ గ్రామాల్లో కనిపిస్తున్న అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా కళావతి, విక్రాంత్‌లు మాట్లాడుతూ విశ్వసనీయతకే పట్టం కట్టాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన నాయకుడు కేవలం జగన్‌మోహన్‌రెడ్డేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సంబంధించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీని అందించాలని అభ్యర్థించారు.

రాజకీయ విలువలుండాలి

అధికార కాంక్షతో వైఎస్సార్‌సీపీలో చేరి ప్రజల గౌరవాన్ని పొంది ఇప్పుడు రాజకీయ విలువలు పాటించకుండా పార్టీలు మారే నాయకులకు ప్రజలు గట్టిగా మీ ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. వాటపాగులో పార్టీ మారిన నాయకుల తీరును ఎండగట్టారు. అటువంటి నాయకులను నమ్మవద్దని, వారి వెంట వచ్చిన వారిని తిరస్కరించాలన్నారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మాళి భాను, వైస్ ఎంపీపీలు కనపాక సూర్యప్రకాష్, వాకముడి అనిల్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కోట మంజు భార్గవి, కనుమల సంధ్యారాణి, దుప్పాడ కళావతి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లి శివప్రసాద్, పాణి సాయిరాం, మజ్జి నవీన్‌కుమార్, ఎ.సూర్యనారాయణ, కోట అజయ్‌బాబు, జి.రవికుమార్, లోలుగు విశ్వేశ్వరరావు, వావిలపల్లి రాజేష్, మెరగల అప్పలనాయుడు, రణస్థలం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణపై ప్రత్యేక దృష్టి

- డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.జగన్నాథరావు



గుమ్మలక్ష్మీపురంలో వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ

గుమ్మలక్ష్మీపురం: రక్తహీనత నివారణపై వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.జగన్నాథరావు అన్నారు. గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ ఆర్‌బిటీఐ వద్ద గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లోని పీహెచ్‌సీల వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి పలు ఆరోగ్య కార్యక్రమాలపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, శిశువులు, కిశోర బాలికల్లో రక్తహీనతను గుర్తిస్తే తక్షణమే నివారణ చర్యలు చేపట్టి హిమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందే వరకు పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి త్రైమాసికంలోనే గర్భిణుల రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలని, తద్వారా హైరిస్క్ గర్భిణులను సులభంగా గుర్తించవచ్చన్నారు. అలాగే శిశు ఆరోగ్య పర్యవేక్షణ కూడా అవసరమేనని, టీకాలు, బరువు, శ్వాస ప్రక్రియ తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. ఫ్రీజం 10 పక్కాగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియా ప్రభావతి ప్రాంతాలలో జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జ్వర నిర్ధారణ పరీక్షలు సత్వరమే చేపట్టాలని ఆదేశించారు. వేసవి రీత్యా వడదెబ్బ, డీహైడ్రేషన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి, జాగ్రత్తలు తెలియజేయాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రతీ ఆరోగ్య కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి.జగన్మోహన్‌రావు, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘుకుమార్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణతోనే మలేరియా నిర్మూలన



ప్రదర్శనలో నినాదాలు చేస్తున్న వైద్య సిబ్బంది

భామిని: భామిని పీహెచ్‌సీ వద్ద దోమలు నిర్మూలిద్దాం...మలేరియాను పాలద్రోలుదాం..అంటూ గురువారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ మలేరియా దినం సందర్భంగా నిర్మూలన కార్యక్రమాలపై భామిని వైద్యాధికారి డాక్టర్ పసుపులేటి సోయల్ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు. సబ్ యూ నిట్ అధికారి పి.అప్పారావు సారథ్యంలో దోమల నిర్మూలన నినాదాలు చేశారు. సీహెచ్‌ఓ సిహెచ్.భాస్కరరావు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మంచి చేశాం... మరో అవకాశమివ్వండి



మంతినివలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు తదితరులు

- ఎన్నికల ప్రచారంలో శత్రుచర్ల పరీక్షిత్‌రాజు

కురుపాం: బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన జగనన్న సంక్షేమ ప్రభుత్వానికి మరో అవకాశమివ్వాలని పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పలు కాలనీల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్లి ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలపై వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందించారన్నారు. మీ కుటుంబాలకు ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో మేలు జరిగితేనే మరో అవకాశమివ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గార్ల సుజాత, ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ సుజాత, ఎంపీటీసీలు వెలమల బంగారునాయుడు, టి.వి.ఎస్.స్వామియాజులు, గౌడు సంతోషిరాణి, జిల్లా కోఆప్షన్ సభ్యుల షేక్ నిషార్, వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు శెట్టి నాగేశ్వరరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు డా.అంధవరపు కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, ఆకుల శ్రీధర్, షేక్ నూరెల్ల, డి.రాము, రాయిపిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో తాగునీటి సరఫరా

భామిని: మండలంలోని కోసంగిగూడ ఆదివాసీ గిరిజనుల దాహార్తి తీర్చేందుకు గురువారం నుంచి ట్యాంకర్లతో తాగునీరు అందిస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ అలికాన సందీప్ సారథ్యంలో ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తున్నారు. గ్రామంలో చేతిబోర్లు అడుగంటడంతో తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న గిరిజనుల నీటి కష్టాలు తీర్చేందుకు చర్యలు చేపట్టారు. భామిని పాయింట్‌కు ట్యాంకర్లతో నీరు సరఫరా చేసి కోసంగిగూడకు తరలిస్తున్నారు. రోజు విడిచి రోజు తాగునీరు అందించనున్నట్టు ఏఈఈ తెలిపారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి...



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న శత్రుచర్ల పరీక్షిత్‌రాజు

జియ్యమ్మవలస: మండలంలోని టీకే జమ్ము గ్రామంలో యువత టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. చినమేరంగిలోని ఎమ్మెల్యే స్వగృహంలో యువత మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువాలు వేసుకున్నారు. కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి గెలుపే లక్ష్యంగా పనిచేసి మూడవ సారి గెలిపించుకుంటామని వారన్నారు. కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

హడావిడి అంతా మందుబాబులదే..

పార్వతీపురం టౌన్: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయచంద్ర నామినేషన్ సందర్భంగా పార్వతీపురం పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణవాసులు, వాహన చోదకులు ట్రాఫిక్‌లో చిక్కుకుని మండుటెండలో ఇబ్బందులు పడ్డారు. మందుబాబులకు మద్యం ఏరులై పారించారు. ర్యాలీలోనే మందుబాబులు మద్యం షాపుల వైపు పరుగులు తీశారు. కొంతమంది మద్యం ఎక్కువగా సేవించి రోడ్లపై పడ్డారు. వారికి చికిత్స అందించేందుకు 108 వాహనంలో ఆస్పత్రులకు తరలించారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ రూ.200, మందు అందించినట్లు స్వయానా తెలుగు తమ్ముళ్లే చెపుతున్నారు. రూ.200 ఇస్తామని ఆశపెట్టి ఎండలో ర్యాలీ నిర్వహించి కొంతమందికి పేమెంట్లు అందక పోవడంతో తమ్ముళ్లు తీవ్ర నిరాశకు గురయ్యారు.

విత్తనాల సేకరణ



సేకరించిన విత్తనాలను పరిశీలిస్తున్న డీపీఎం పి.షన్ముఖరాజు

గుమ్మలక్ష్మీపురం: ప్రకృతి వ్యవసాయం సాగులో మరింత ప్రోత్సాహం అందించేందుకు నవధాన్యాల విత్తనాలను రైతుల నుంచి సేకరిస్తున్నట్లు డీపీఎం పి.షన్ముఖరాజు తెలిపారు. మండలంలోని మండ గ్రామంలో జ్యోతి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు రైతుల నుంచి 12 రకాల విత్తనాలను కలిపి మొత్తం 120 కేజీలను గురువారం సేకరించారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన డీపీఎం మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన విత్తనాలతో నవధాన్యాల కిట్లను తయారు చేస్తామని, వాటిని మళ్లీ రైతులకు ఇచ్చి నవధాన్యాల సాగుపై ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట ఎంఎల్‌టీ గణేష్, ఎంటి జి.నిర్మలాదేవి, ఎల్1 ప్రసాద్, ఐసీఆర్‌పీలు ఉన్నారు.

నిబంధనలు పాటించాల్సిందే



చెక్‌పోస్టు వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ

పాలకొండ రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ప్రాప్తికి ఎన్నికల నిబంధనలను ప్రతీ ఒక్కరు పాటించాలని పాలకొండ సీఐ ఎం.చంద్రమౌళి స్పష్టం చేశారు. గురువారం పలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సంబంధిత ఘర్షణలకు దూరంగా ఉండాలని యువతకు హితవు పలికారు. ఈ క్రమంలో విశాఖ రహదారిలో గల సీఎంపురం కూడలి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీసు చెక్‌పోస్టు వద్ద ముమ్మర వాహన తనిఖీలను నిర్వహించారు. ఎన్నికల క్రమంలో మద్యం, నగదు, నిషేధిత పదార్థాల రవాణాపై డేగకన్ను వేయాలని, వాహన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఆయన వెంట ఎస్ఐ ఎన్.ప్రసాంత్‌కుమార్ తదితరులున్నారు.

డిప్యూటీ ఈవోను కలిసిన ఉపాధ్యాయులు



డిప్యూటీ ఈవోకు మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

సీతంపేట: ఐటీడీఏ డిప్యూటీ ఈవోగా బాధ్యతలు చేపట్టిన పాలక నారాయుడును ఉపాధ్యాయులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు పాలక పురుషోత్తం, పి.కృష్ణారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కళావతి ప్రచారం

భామిని: మండలంలోని నులకజోడు, బురుజోల సచివాలయాల పరిధిలో పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి శుక్రవారం ఎన్నికల ప్రచారం చేయనున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తోట సింహాచలం, ఎంపీపీ తోట శాంతికుమారి గురువారం తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొనాలని కోరారు.

పాలకొండ నియోజకవర్గంలో నామినేషన్ వేసిన అభ్యర్థులు

పార్టీ	అభ్యర్థి
వైఎస్సార్‌సీపీ	విశ్వాసరాయి కళావతి
వైఎస్సార్‌సీపీ డమ్మీ	ఉల్లిబద్ర లక్ష్మి
గోండ్వాన దండకారణ్యపార్టీ	బిడ్డిక ఉమామహేశ్వరరావు
ఇండియన్ నేషనల్ కాంగ్రెస్	సవర చంటిబాబు
జనసేన	నిమ్మక జయకృష్ణ
స్వతంత్ర అభ్యర్థి	నిమ్మక పాండురంగ
జాతీయ జనసేన పార్టీ	నిమ్మక కృష్ణ
నవరంగ కాంగ్రెస్‌పార్టీ	కద్రక జయపాలు
బహుజన సమాజ్‌పార్టీ	వూయక బానుచందర్
ఇండియన్ నేషనల్ కాంగ్రెస్	కూరంగి కృష్ణారావు

– సీతంపేట

గిరిజన గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాల జాతర

- ప్రకటన విడుదల
- ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు
- రెండు ఐటీడీఏల పరిధిలో 1030 సీట్లు



సీతంపేట బాలికల కళాశాల

సీతంపేట: గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఇంగ్లిష్ మీడియంలో మొదటి సంవత్సరం 2024 - 25 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు గిరిజన గురుకుల సొసైటీ కార్యదర్శి ఎస్.భార్గవి నోటిఫికేషన్ జారీ చేశారు. సీతంపేట, పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో 1030 సీట్లు వివిధ గ్రూపుల్లో భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. గిరిజన గురుకులాల్లో చేరే విద్యార్థులకు ఉచిత భోజన వసతితో పాటు వైద్య సదుపాయాలు, యూనిఫారం, పుస్తకాలు, ఇతర మెటీరియల్ ప్రభుత్వం అందిస్తోంది. పార్వతీపురం మన్యం జిల్లాల్లో 8 కళాశాలలు ఉన్నాయి. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీలతో పాటు వొకేషనల్ అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్, సీజీఏ గ్రూపులున్నాయి. ఈ సంవత్సరం టెన్త్ ఫలితాల్లో మన జిల్లాకు మొదటి స్థానం రావడం, అందులోనూ ట్రైబల్ వెల్ఫేర్ విద్యా సంస్థల్లో 98 శాతం ఫలితాలు సాధించడంతో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్‌లకు డిమాండ్ ఏర్పడింది.

సకాలంలో దరఖాస్తు చేసుకోవాలి



గిరిజన విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు త్వరితగతిన దరఖాస్తులు చేసుకోవాలి. పూర్తి స్థాయిలో మెరిట్ ప్రాతిపదికన సీట్లు కేటాయించడం జరుగుతుంది. దరఖాస్తు చేయు విధానం, ఇతర వివరాలు వెబ్‌సైట్లో ఉంటాయి. అలాగే కళాశాలల ప్రిన్సిపాళ్లను కూడా సంప్రదించవచ్చు. – పైడి నాగభూషణరావు, కన్వీనర్ ప్రిన్సిపాల్, బాలుర గిరిజన గురుకుల కళాశాల

మెరిట్ ఆధారంగానే...

ఈ దఫా పదో తరగతిలో వచ్చే మెరిట్ మార్కులు ఆధారంగా సీట్లు భర్తీ చేయనున్నారు. ప్రతీ గ్రూపుకు 40 సీట్లు కేటాయించారు. దీనిలో ఎస్టీ 36 సీట్లు, ఎస్సీ, బీసీ, వోసీ, ఏఈక్యూ ఒక్కో సీటు మొత్తం నాలుగు సీట్లు భర్తీ చేస్తారు. వొకేషనల్ ఎఅండ్‌టీ 20, సీజీఏ గ్రూపులో 30 సీట్లు పూర్తి స్థాయిలో ఎస్టీలకు కేటాయించారు. విద్యార్థులు ఆన్ లైన్‌లో డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.ఏపీటీడబ్ల్యూఆర్.గవ్.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

షెడ్యూల్ ఇలా..

దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది	15.05.2024
మెరిట్ జాబితా ప్రకటన	20.05.2024
కౌన్సెలింగ్ తేదీ	22.05.2024
తరగతుల నిర్వహణ	01.06.2024

ట్రైబల్ వెల్ఫేర్ గురుకులాల్లో	ఖాళీలిలా..
సీతంపేట (బాలురు)	170
సీతంపేట (బాలికలు)	140
పెద్దమడి (బాలురు)	120
పి.కునాయివలస(బాలికలు)	140
కురుపాం (బాలికలు)	80
బద్రగిరి (బాలురు)	120
పి.కోనాయివలస(బాలురు)	140
బద్రగిరి (బాలికలు)	120
మొత్తం	1030

పాలకొండ నియోజకవర్గంలో 12 నామినేషన్లు

సీతంపేట: పాలకొండ నియోజకవర్గంలో ఈ నెల 18 నుంచి 25 వరకు జరిగిన నామినేషన్ స్వీకరణలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు మొత్తం 12 నామినేషన్లు వేసినట్టు రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్‌ల చివరి రోజు గురువారం 6 వచ్చాయన్నారు. చివర తేదీ వరకు నామినేషన్‌లు పరిశీలిస్తే వైఎస్సార్‌సీపీ 2, వైఎస్సార్‌సీపీ డమ్మీ 1, జనసేన 2, కాంగ్రెస్ పార్టీ 1, కాంగ్రెస్ పార్టీ డమ్మీ 1, గోండ్వాన దండ కారణ్య పార్టీ 1, జాతీయ జనసేన పార్టీ 1, నవరంగ కాంగ్రెస్ పార్టీ 1, బీఎస్‌పీ 1, ఇండిపెండెంట్ ఒకరు నామినేషన్ దాఖలు చేశారు.